క్లుప్తంగా

భావ ప్రచార పరిషత్ రాష్ట్ర కన్వీనర్‌గా సుబ్రహ్మణ్యశర్మ



హుజూర్‌నగర్ : సుప్రసిద్ధ స్వచ్ఛంద సేవా సంస్థ రామకృష్ణ మఠం ఆధ్వర్యంలో నడిచే వివేకానంద భావ ప్రచార పరిషత్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా హుజూర్‌నగర్‌కు చెందిన దేవులపల్లి సుబ్రహ్మణ్యశర్మ నియమితులయ్యారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని రామకృష్ణ మఠంలో నిర్వహించిన పరిషత్ తెలంగాణ కమిటీ సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు ఆయనకు అభినందనలు తెలిపారు.

కరాటే పోటీల్లో ప్రథమస్థానంలో రఘునాథపాలెం విద్యార్థి



పాశం వినీల్ కృష్ణ

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెంకు చెందిన విద్యార్థి పాశం వినీల్ కృష్ణ ఆదివారం చెన్నైలో జరిగిన సెకండ్ నేషనల్ కరాటే పోటీల్లో పర్పుల్ ఫస్ట్ బెల్ట్ విభాగంలో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానిలో నిలిచాడు. ఈ సందర్భంగా వినీల్ కృష్ణను తల్లిదండ్రులు నరసింహారావు, ప్రవళిక దంపతులు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందించారు. వినీల్ మరింతగా రాణించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. కాగా, హైదరాబాద్‌లోని గాజులరామారంలో గల య్యారా స్కూల్‌లో వినీల్ కృష్ణ ఐదవ తరగతి చదువుతున్నాడు.

నోట్ బుక్స్ పంపిణీ



నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సోమవారం నేరేడుచర్ల పట్టణంలోని రామాపురంలో గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యడవల్లి అనంత రెడ్డి, క్లబ్ సభ్యులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, బట్టు మధు, కందిబండ శ్రీనివాస్, యూసుఫ్, విశ్వనాథం, వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు మాధురి తదితరులు ఉన్నారు.

పాస్టర్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇమానియేల్



ఇమానియేల్‌ను సన్మానిస్తున్న డేవిడ్ రాజు, తదితరులు

నేరేడుచర్ల : పాస్టర్ ఫెలోషిప్ హుజూర్‌నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.ఇమానియేల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ ఫెలోషిప్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి.డేవిడ్ రాజు తెలిపారు. సోమవారం నేరేడుచర్లలోని నర్సయ్యగూడెంలో పాస్టర్ ఫెలోషిప్ నేరేడుచర్ల అధ్యక్షుడు ఏ.జాన్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇమానియేల్‌ను సత్కరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు కృపానందం, ఉపాధ్యక్షుడు యాకోబ్, దేవాదానం, సుధాకర్, జన్సన్, దేవా భిక్షం, ఫౌల్, ఆనోతు ఫీటర్, అబ్రహం, బాలునాయక్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

పాలకవీడు : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని పాలకవీడు మండలంలోని యల్లాపురం గ్రామంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో గ్రామస్తులు సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేదపండితులు వ్రత పాశస్త్యాన్ని వినిపించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

దళితబంధు నిధులు విడుదల చేయాలి

నేరేడుచర్ల : దళిత బంధు నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ నాయకుడు, దళిత బంధు సాధన కమిటీ నాయకుడు పల్లెపంగ నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నాయకులు నాగార్జున, రవీందర్, నగేష్, హిందూజ, శ్రీనివాస్, శేఖర్, సైదులు, వీరబాబు, రాంబాబు, నాగరాజు తదితరులు ఉన్నారు.

అబుల్ కలాంకు ఘన నివాళి

కోదాడరూరల్ : మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ జబ్బార్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అబుల్ కలాం జయంతిని మైనార్టీ సెల్ డివిజన్ అధ్యక్షుడు షేక్.బాజాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబుల్ కలాం అందరికీ విద్య అందలానే లక్ష్యంతో భారత తొలి విద్యాశాఖ మంత్రిగా అబుల్‌కలాం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. కార్యక్రమంలో బషీర్, కౌన్సిలర్లు షాబుద్దీన్, ఖాజా, నాయకులు అలీ, నజీర్, ఖలీల్, జహీర్, బాబా, ఫయాజ్ తదితరులు ఉన్నారు.

మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ఎంఈఓ సలీం షరీఫ్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆజాద్ జయంతి, జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జాకీర్, కార్యదర్శి అబ్దుల్ గఫార్, ఖాజామియా, కన్నసాహెబ్, జబ్బార్ తదితరులు ఉన్నారు.

అబుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలి



కోదాడరూరల్ : అబుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జబ్బార్ తదితరులు

హుజూర్‌నగర్ : భారత తొలి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో విద్యాభివృద్ధికి కృషి చేయాలని మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రెహనా బేగం అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ డే జరుపుకున్నారు. ఈ సందర్భంగా అబుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, ఆటల పోటీల్లో విజేతలకు మెమెంటోలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, ముస్లింపెద్దలు మౌలానా రహీం, ఎండీ అజీజ్ పాషా, కాంగ్రెస్ నాయకులు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రియదర్శిని విద్యా



హుజూర్‌నగర్ : అబుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

సంస్థల్లో సోమవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి విద్యా శాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు జక్కుల రమేష్, శిరీష, లక్ష్మణ్ రాజు, అమూల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయనాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నడిగూడెం : నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ విజయనాయక్, తదితరులు



హుజూర్‌నగర్ : బహుమతులు ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ రెహానా బేగం, నాయకులు



కోదాడరూరల్ : అబుల్ కలాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించాలి

● ఆర్డీఓ సూర్యనారాయణ

మునగాల : సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇంటికి వచ్చిన సిబ్బందికి వివరాలు తెలిపి సహకరించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. సోమవారం మండలంలోని బరాఖత్‌గూడెం, గణపవరం గ్రామాల్లో కుటుంబ సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏపీఓ శైలజ, ఎన్యుమరేటర్ దొంతిరెడ్డి సులోచన పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూర్యానారాయణ సూచించారు. సోమవారం మండలంలోని గణపవరం, బరాఖత్‌గూడెం గ్రామాల్లో పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైన ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



మునగాల : బరాఖత్‌గూడెంలో కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

నడిగూడెం : మండల వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. సోమవారం రామాపురంలో జరిగిన సర్వేను ఎంపీడీఓ సయ్యద్ ఇమామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం ఎన్యుమరేటర్లకు వివరాలు చెప్పి నమోదు చేయించుకోవాలని కోరారు.

వైభవోపేతం.. విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం

మోతె : మండలంలోని ఉర్లుగొండ గ్రామంలో గల నాగుల గుట్టపై నిర్మించిన శ్రీపార్వతీ సమేత నాగ లింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జలబిందెలతో డప్పు చప్పుళ్ల నడుమ ఆలయానికి చేరుకుని స్వామివారి విగ్రహాలకు, ధ్వజస్తంభానికి జలాభిషేకం చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాముల బృందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, ఆలయ చైర్మన్ గోపాల్‌రెడ్డి, లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ వెంకటలక్ష్మినరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, పులి ఈదయ్య, మామిడి వెంకటేశ్వర్లు, వెలుగు వీరన్న, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



జల బిందెలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

కలకోవలో అయ్యప్పస్వామి పడిపూజ



మహా పడిపూజలో పాల్గొన్న మాలధారులు

మునగాల : మండలంలోని కలకోవలో కందిబండ శ్రీనివాసరావు నారికేళస్వామి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అయ్యప్పస్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ వేదమూర్తి ఇనుపకుతికెల నరసింహామూర్తిశర్మ.. గణపతి పూజ, పుణ్యావచనం, అగ్నిగుండం శంకుస్థాపన, భూమిపూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి పవళింపు సేవ నిర్వహించారు. అయ్యప్ప భక్తుడు గజ్జల శ్రీను గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం అయ్యప్ప మాలధారులను ఉర్రూతలూగించింది. మాలధారులు అగ్నిగుండ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో పురోహితులు వారణాసి భాస్కర్ శర్మ, కలకోవ అయ్యప్ప పీఠం గురుస్వామి మండవ వెంకన్న, గురుస్వాములు కొంపెల్లి వీరబాబు, దొడ్డారపు నాగేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, బెల్లంకొండ చిన వెంకన్న, కాసాని బలరామ్, రంగయ్య, శేఖర్, వీరభద్రం, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడరూరల్ : మండలంలోని దొరకుంట సబ్‌స్టేషన్ పరిధిలో నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుకు పనులు చేస్తున్నందున మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు రూరల్ ఏఈ సైదా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దొరకుంట, నెమలిపురి, బండపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

మునగాల మండలంలో..

మునగాల : మండలంలోని తిమ్మారెడ్డిగూడెం సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ వికాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అత్యవసరంలో రక్తదానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గర్భవతికి ఓ పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో ఆమె కుటుంబ సభ్యులు జన చైతన్య ట్రస్ట్ సభ్యులను సంప్రదించారు. దీంతో సోమవారం వారు కొడిమేల లక్ష్మణ్‌తో మాట్లాడి రక్తదానం చేయించారు. ట్రస్ట్ అధ్యక్షుడు పారా సాయి, సభ్యులు పాల్గొన్నారు.

అధికారులపై దాడికి ఖండన

హుజూర్‌నగర్ : విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిలపై జరిగిన దాడిని ఖండిస్తున్నామని టీఎన్‌జీఓ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.ఇంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సైదిరెడ్డికి నివాళి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన సాముల జైపాల్‌రెడ్డి ఫౌండేషన్ అధినేత సాముల జైపాల్‌రెడ్డి (ఎస్ఆర్‌వి) తండ్రి సైదిరెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమవారం గ్రామంలో నిర్వహించిన సైదిరెడ్డి సంతాప సభలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీషాకొండారెడ్డి, సారెడ్డి భాస్కర్‌రెడ్డి, నందిరెడ్డి సైదిరెడ్డి, సాములు బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ సభ్యత్వ నమోదు

నేరేడుచర్ల : నిరుద్యోగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో ఏఐవైఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంఘం నాయకులు భరత్, సతీష్, హరీష్ ఉన్నారు.

తక్కువ వడ్డీకే రుణాలు

చిలుకూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందజేస్తున్నట్లు కోదాడ సహకార బ్యాంకు మేనేజర్ కృష్ణ తెలిపారు. సోమవారం చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రుణాలు, తదితర అంశాలపై డైరెక్టర్లు, రైతులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. చైర్మన్ గన్నా పద్మావతి, సీఈఓ చిలువేరు లక్ష్మీనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ బాలకృష్ణ, డైరెక్టర్లు కొండా సోమయ్య, కస్తూరి సైదులు, బెల్లంకొండ సైదులు, రైతులు దొడ్డా గురవయ్య, గన్నా అశోక్, నెల్లూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోతె : మండలంలోని తుమ్మగూడెం, బీక్యతండా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు రకం వడ్లకు 17 శాతం, సన్నాలకు 14 తేమ శాతం వచ్చే వరకు ఆరబోయాలని సూచించారు. నాయకులు, రైతులు పాల్గొన్నారు.

భరతనాట్యంలో రాణిస్తున్న చిన్నారి



భరతనాట్యం చేస్తున్న సోహితారెడ్డి

మఠంపల్లి : మండలంలోని నాగార్జున సిమెంట్స్ పరిశ్రమలో గల పాఠశాలలో ఫస్ట్ క్లాస్ చదువుతున్న ఆరేళ్ల చిన్నారి, పరిశ్రమ అధికారి దస్తగిరిరెడ్డి కుమార్తె భూమా సోహితారెడ్డి భరత నాట్యంలో రాణిస్తోంది. సోమవారం మేళ్లచెరువులోని ఇష్టకామేశ్వరీ సహిత శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన భరతనాట్యం ప్రదర్శనలో సోహితారెడ్డి పాల్గొని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారిని కుటుంబసభ్యులతో పాటు పలువురు ప్రశంసించారు. కాగా, సోహితారెడ్డి మూడేళ్ల నుంచే భరతనాట్యం చేర్చుకుంటుందని, ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో నిర్వహించిన భరతనాట్యం ప్రదర్శనలో పాల్గొని బహుమతులు, ప్రశంసాపత్రం అందుకుందని చిన్నారి తండ్రి దస్తగిరిరెడ్డి తెలిపారు.

అభయాంజనేయస్వామికి పుష్పాభిషేకం



పుష్పాభిషేకం చేస్తున్న వేద పండితులు

కోదాడరూరల్ : మండలంలోని దొరకుంటలో గల అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని కృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వంగిపురం పవన్‌కుమార్ ఆచార్యులచే స్వామివారిని సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని తీరొక్క పూలతో అలంకరించి పుష్పాభిషేకం చేశారు. తదనంతరం సీతారామచంద్రస్వామి కల్యాణాన్ని జరిపించారు.

వెంకయ్య సేవలు మరువలేనివి

కోదాడరూరల్ : గుడిబండలో కాంగ్రెస్ బలోపేతానికి పాలడుగు వెంకయ్య చేసిన సేవలు మరువలేనివని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం గుడిబండలో నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు వెంకయ్య సంతాప సభలో ఆయన మాట్లాడారు. యరగాని లక్ష్మయ్య, ఎండీ.రఫీ, సిద్ధయ్య, నాగరాజు, హసన్‌అలీ తదితరులు ఉన్నారు.

క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

● కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

నడిగూడెం: గురుకుల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ను క్రీడా జ్యోతి వెలిగించి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడల్లోనూ రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. భవిష్యత్‌లో నడిగూడెం గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని అన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. కార్యక్రమంలో డీసీఓ విద్యాసాగర్, మండల విద్యాధికారి ఉపేందర్‌రావు, ప్రిన్సిపాల్ వాణి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు దున్నా వెంకటేశ్వర్లు, అరుణ కుమారి, విజయలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ బాణాల కవిత, పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాణాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, జనగామ జిల్లాలకు చెందిన వివిధ గురుకుల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

మౌలానాకు కలెక్టర్ సన్మానం

గరిడేపల్లి: పంచాయతీ రాజ్ శాఖలో గత 40 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పనిచేసిన మౌలానా గరిడేపల్లి మండలంలో ఎంపీఓగా చేసి ఇటీవల పదవి విరమణ పొందారు. ఈమేరకు సోమవారం కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ తన కార్యాలయానికి పిలిపించుకొని ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వీవీ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మౌలానాను సన్మానిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



మాట్లాడుతున్న డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు

పాలకవీడు : పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు అన్నారు. సోమవారం మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో పర్యావరణ పరిరక్షణ వారోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతిని సంపదను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. అదేవిధంగా పర్యావరణం, ఖనిజ సంపదపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీజీఎం నాగమల్లేశ్వరరావు, జీఎంలు కళ్యాణచక్రవర్తి, ఎండీ మస్తాన్, పి.శ్రీనివాసరావు, బి.జగన్‌మోహన్‌రావు, డీజీఎంలు పి.నరసింహారెడ్డి, కేవీఎల్.నరసింహరావు, ఏజీఎంలు ఎన్ఎస్.ప్రవీన్‌కుమార్, గోపాలకృష్ణ, చీఫ్ మేనేజర్లు తిరుపతిరావు, రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

శివాలయాల్లో కార్తీక మాస పూజలు



నేరేడుచర్ల : సోమప్ప ఆలయంలో శివుడికి పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు



మేళ్లచెరువు : శివాలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నేరేడుచర్ల : కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా మండలంలోని సోమప్ప ఆలయం, దిర్శించర్లలోని శివాలయం, నేరేడుచర్లలోని అన్నపూర్ణేశ్వర స్వామి ఆలయంలో పూజారులు ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, ఫణికుమార్‌శర్మ, ఉగ్రదండి శివప్రసాద్‌శర్మలు శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు తెల్లవారుజాము నుంచే ఆలయాల్లో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం పరమశివుడిని దర్శించుకున్నారు.

మేళ్లచెరువు శివాలయంలో విశిష్ట పూజలు

మేళ్లచెరువు : కార్తీక సోమవారం సందర్భంగా మేళ్లచెరువు మండల కేంద్రంలోని శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆలయంలో విశిష్ట పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పుణ్యావచనం, పంచామృతాభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి విశేష అలంకరణ, ఆశీర్వచనాలు, తదుపరి తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. భక్తులు సోమవారం తెల్లవారుజామున ఆలయానికి తరలివచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, ఎస్ఐ పరమేష్, ఆలయ మేనేజర్ కొండారెడ్డి, అర్చకులు శివ విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



మఠంపల్లి : కృష్ణానదికి హారతి ఇస్తున్న అర్చకులు

కృష్ణానదికి కార్తీక హారతి

మఠంపల్లి: కార్తీక మాసం సందర్భంగా మట్టపల్లి క్షేత్రంలోని కృష్ణానదికి సోమవారం సాయంత్రం అర్చకులు హారతి ఇచ్చారు. అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పల్లకీలో ప్రహ్లాద స్నాన ఘట్టానికి తరలించి ప్రత్యేక పూజలు చేశారు.

ఆంజనేయస్వామి ఆలయంలో..

నడిగూడెం : కార్తీక మాసం సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం ఆకాశ దీపం వెలిగించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖర్‌శర్మ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాణి, రేపాల ఉషారాణి, బుస్సా సులోచన, సునీత, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప దేవాలయం ఆవరణలో గల అన్నదాన వితరణ కేంద్రంలో సోమవారం 110 మంది అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు. ఈ అన్నదానానికి మండల కేంద్రానికి వంగవేటి వెంకటగురుమూర్తి -శ్రీలక్ష్మి, బత్తిని నాగరాజు -పిచ్చమ్మ, వేట సైదారావు- ఉమ, సిరికొండ గోవింద్ -కామేశ్వరి, ముకుందాపురం గ్రామానికి చెందిన బోళ్ల కృష్ణారెడ్డి -లలిత దంపతులు సహకరించినట్లు ఆయన తెలిపారు. పెంటకొట్టు సురేష్, కొమ్ము ఈదారావు, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

11 ఏళ్లుగా మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్ నగర్ రోడ్డులో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. 11 ఏళ్లుగా మాలధారులకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నారు. మొదటి రోజు అన్నదానానికి ఓరుగంటి రాంప్రసాద్ -మాధవి దంపతులు సహకరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, మాలధారులు ఉన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం ఆవరణలో సోమవారం శ్రీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నడిగూడెం, బృందావనపురం గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు, చేశారు. ఆలయ అధ్యక్షుడు రేపాల పురుషోత్తం, కార్యదర్శి ఎండి.రమణ, మాజీ సర్పంచ్‌లు చిల్లంచర్ల సత్యనారాయణ, రేపాల ఉషారాణి, బుస్సా మహేష్, గజ్జి అప్పారావు, దివ్వెల శ్రీను, మోహన్, శ్రీకాంత్, సులోచన, పూజారి రాజశేఖర్ శర్మ, భక్తులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

వీరాంజనేయస్వామి ఆలయంలో..

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న జ్యోతి కుమారుడు శ్యామ్ వర్ధంతి సందర్భంగా సోమవారం చిలుకూరులోని వీరాంజనేయస్వామి ఆలయంలో అయప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ గురవయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు యడవెల్లి పుల్లారావు, గుండు శ్రీనివాస్, కొండలు, అయప్ప మాలధారులు, పాల్గొన్నారు.

గ్యారంటీల అమలులో విఫలం

నేరేడుచర్ల : ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీను నాయక్ ఆరోపించారు. సోమవారం నేరేడుచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు కుంటుబడిపోతున్నాయని అన్నారు. గెలిచిన 100 రోజులలో 420 హామీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయాలేదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పసుపులేటి నర్సింహారావు, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు పల్లెపంగ నాగరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నాగార్జున, నాగశేఖర్, నగేష్, వాసు, నాగయ్య తదితరులు ఉన్నారు.